మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 29 నవంబరు 2023 



# ముగిసిన ప్రచారం

- ప్రలోభాలకు తెర
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఓటర్లపై దృష్టి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఎట్టకెలకు ముగిసింది. 12 రోజుల పాటు ఏకదాటిగా ప్రచారం నిర్వహించిన ఆయా రాజకీయ పార్టీలు ఇప్పుడు ప్రలోభాలకు తెర లేపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ఎన్నికల నిశబ్ద వాతావరణంతో పార్టీ అభ్యర్థులు భయందోళనకు గురైతున్నారు. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో మొత్తం 14 అసెంబ్లీ నియోజకవర్గాలలో వచ్చేనెల 3వ తేదిన పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్, బిఆర్‌యస్, బిజెపి పార్టీలు అన్ని చోట్ల నువ్వా నేనా అనేరీతిలో ప్రచారం కొనసాగించారు. కొన్నిచోట్ల స్వతంత్ర అభ్యర్థులు కూడా ప్రధాన పార్టీల దాటికి తట్టుకొని ఎన్నికల ప్రచారం చేశారు. మంగళవారం సాయంత్రం నాటికి ప్రచారం సమాప్తం అయింది. రాజకీయ నాయకులు, కార్యకర్తలు, పట్టణాల్లో, గ్రామాల్లో ఎవరికి వారుగా ప్రచారం చేసుకుంటున్నారు. అధికార బిఆర్‌యస్ పార్టీ అవినీతి అక్రమాలపై కాంగ్రెస్ బిజెపిలు ఫోకస్ చేసి ప్రచారం నిర్వహించారు. అయితే ప్రతిపక్షాల ప్రచారాన్ని తిప్పికొడుతు బిఆర్‌యస్ కూడా ఎన్నికల ప్రచారం నిర్వహించి హాట్రిక్ విజయం సాధిస్తామని ధీమాలో ఉన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలే మరోసారి గెలిపిస్తాయని నమ్మకంతో ఉన్నారు. సర్వేలన్ని కాంగ్రెస్ వైపు ఉన్నాయని ఈ సారి కాంగ్రెస్ గాలి వీస్తుందని ఓటర్లపై భారం వేసి కాంగ్రెస్ నాయకులు పోలింగ్‌వైపు చూస్తున్నారు. రామ రాజ్య స్థాపన కోసం బిజెపి నాయకులు ప్రధాన ఎజెండాగా ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి

మిగతా 2లో

# ఎవరి కనుసన్నల్లో పనిచేస్తున్నట్లు

- వివాస్పద కేసులో గుట్టుగా విచారణ
- విచారణ జరిపిందెవరు? వివరాలెక్కడ?
- దారి వెంట సిసి కెమెరాపుటేజీలు పరిశీలించారా?
- సోషల్‌మీడియాలో వచ్చిన వీడియోలుపరిశీలించారా?
- వాహనాలనుసీజ్‌చేశారా?
- పోలీస్ చెక్‌పోస్టులను ఎలా దాటి వెల్లగలిగాయి
- ఎక్సైజ్ శాఖ తీరు పై అనుమానాలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలో ఎన్నికలలో పంపిణి చేసేందుకు బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ దుకాణంనుండి అధికారపార్టీ తరలిస్తున్న మద్యం కేసు విచారణ విషయంలో ఎక్సైజ్ శాఖ అనుసరిస్తున్న తీరు పలు సందేహాలకు తావిస్తున్నది. రాజకీయ పార్టీలు మద్యం సరఫరాలో ఎక్సైజ్ శాఖ హస్తం ఉందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. లెక్కల్లో చూపేందుకు తాము మద్యందుకాణాలపై కేసులు నమోదు చేశామని చెప్పుకునేందుకు తప్ప వెనక నుండియదావిధిగా మద్యం సరఫరా జరుగుతుందన్న ఆరోపణలుకూడా ఉన్నాయి. నిఘా, పర్యవేక్షణ మాటులన అధికారపార్టీ మద్యం తరలింపుకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇవన్నింటిని నిరాధార ఆరోపణలంటూ ఎక్సైజ్‌శాఖలో ఉన్న కొందరు మేధావులుగా చెప్పుకుంటున్న అధికారులు తేలిక్కా కొట్టి వేయవచ్చుకానీ అర్ధరాత్రి ప్రధానరోడ్డుపైనే



సీజ్‌తర్వాత పోటోకు ఎక్సైజ్ ఫోజ్

పెద్ద ఎత్తున తరలిన మద్యం గురించి విచారణ తీరు ఎక్సైజ్ అధికారుల గుట్టు రట్టు చేస్తుందనిఅంటున్నారు.

### నిర్లక్ష్యమా? చాకచక్యమా?..

నాగర్‌కర్నూల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గలమద్యం దుకాణం నుండి వాహనాలలో పెద్ద ఎత్తున మద్యంతరలించిన విషయం సోషల్ మీడియాలో రావడంతో ఎన్నికలపరిశీలకులు ,జిల్లా ఎన్నికల అధికారి విచారణకు ఆదేశించారు. విచారణజరిపి స్టాక్ తేడాలుగుర్తించాలని దుకాణం సీజ్ చేయాలని, తరలించిన మద్యం రికవరీ చేయాలంటూ ఆదేశాలు ఇచ్చారు. దీంతో విధిలేని పరిస్థితిలో జరిపిన విచారణ మొక్కుబడిగా చేసినట్లు స్పష్ట మవుతున్నది. నాయకుల కనుసన్నల్లో కాకుండా ఎన్నికల సంఘంఆధీనంలో పనిచేయాల్సి ఉంటుందన్న విషయాన్ని ఛీఫ్ సెక్రటరీ ప్రకటించిన తర్వాత కూడా నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ అధికారుల తీరులో మార్పు కనపడిన దాఖలాలులేవు. చట్ట విరుద్ధంగా మద్యం తరలించిన కేసులో విచారణజరిపినట్లు కేవలం కొద్ది కాటన్లు మాత్రమే మద్యం తరలించినట్లు చూపించడమేగాక ఉన్నస్టాక్ వివరాలను కూడా తక్కువగా చూపించారన్న ఆరోపణలున్నాయి. నాగర్‌కర్నూల్ ఎక్సైజ్‌సిఐ విచారణజరిపినట్లు సాయంత్రానికి

మిగతా 2లో

## ప్రకటనల జారీ కోసం..

# అనుమతి తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





**గద్వాల మేజర్ న్యూస్:** సైలెన్స్ పీరియడ్‌లో పత్రికలు, టీవీ, రేడియో, ఇతర మాధ్యమాలలో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనల జారీ కోసం ముందుగా జిల్లా కేంద్రంలోని ఎమ్ సీ ఎమ్ సీ కమిటీ అనుమతి తప్పనిసరి, నిబంధనలు అతిక్రమించినచో కఠిన చర్యలు తీసుకోవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధన ప్రకారం సాధారణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు 48 గంటల ముందు అనగా నవంబర్ 28వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి 30 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సైలెన్స్ పీరియడ్ పాటించాలని కలెక్టర్ అన్నారు. ఈ పీరియడ్ లో ప్రభావితం చేసే వార్తలను, ప్రకటనలను వార్తా పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియా, ఇతర

మిగతా 2లో

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే..

# మరోసారి బీఆర్ఎస్ రావాలి

- ముస్లింలను పాకిస్తాన్ వారితో పోల్చిన చరిత్ర కాంగ్రెస్ నాయకునిది
- ఊరు పేరుతో మతకలహాలు సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది
- క్లాక్ టవర్ వద్ద కార్నర్ మీటింగ్‌లో మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ముస్లింలను పాకిస్తాన్ వారితో పోల్చిన చరిత్ర ప్రస్తుతం కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థిదని మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరి క్లాక్ టవర్ వద్దకు వచ్చి అక్కడ భారీగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు.

● అన్నీ అబద్ధపు కూతలతో ప్రతిపక్షాలు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నాయన్నారు. ప్రతిపక్షాల తీరు దొంగలు, తోడేళ్ల గుంపు గొర్రెల మంద మహబూబ్ నగర్ మీద పడినట్లుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు రౌడీషీటర్లను, దుర్మార్గులను వెంటేసుకుని తిరుగుతున్నారని అన్నారు. పేద ప్రజల కోసం కడుతున్న హాస్పిటల్‌ను హోటల్ అంటున్నారని... పర్యాటక శాఖ నిర్మిస్తున్న బడ్జెట్ హోటల్ ను 99 ఏళ్ల లీజు అంటూ తప్పుడు కూతలు కూస్తున్నరాని అన్నారు. ప్రజల

మిగతా 2లో

## కాంగ్రెస్‌వి అన్నీ

# బూటకపు వాగ్దానాలు

- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మిథున్ కుమార్ రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మెజర్‌న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేస్తున్న వాగ్దానాలు బుటకము అని బిజెపి యంఎల్‌ఏ అభ్యర్థి మిథున్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఇక్కడ జరిగిన బిజెపి ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం అయిపోయిందని అంటున్నారు. కానీ ప్రతి భారతీయుడు నరేంద్ర మోడీని గుండెల్లో పెట్టుకొని తిరుగుతారు. ఈరోజు నరేంద్ర మోడీ ప్రతి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వస్తున్నాయి. ఐదు గ్యారెంటీల పేరు చెప్పి కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంది. ప్రజలు నమ్మి వాళ్ళని ఓట్లు వేశారు. ఆ పథకాలకు 40 వేల కోట్ల రూపాయలు కావాలంట. ఇక్కడ కూడా గ్యారెంటీల పేరు చెప్పి గెలవాలని చూస్తున్నారు. కాంగ్రెస్కు ఓటు వేసి గెలిపిస్తే మనకు హ్యాండ్ ఇచ్చి వెళ్లడం

మిగతా 2లో

## ముగిసిన ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

సంక్షేమ పథకాలు చూసి డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చేలా ప్రజలు మావైపే ఉన్నారని బిజెపి నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయి అగ్రనాయకులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. ఆయా పార్టీల్లో ప్రధాన నాయకుల రోడ్‌షోలు, బహిరంగ సభలు కార్యకర్తలను ఉత్సాహ పరిచాయి. ఇదిలా ఉండగాఎన్నికల ప్రచారం ముగియడంతో పార్టీలు ఇప్పుడు ఓటర్లపై ప్రత్యేక దృష్టి సాధించారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. సెల్‌ఫోన్ మెసెజ్‌లు, గ్రూప్ మీటింగ్‌లు, రహస్యంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు చేస్తుంది. ఎన్నికల వేళ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మద్యం ఎరులై పారుతుంది. ధన ప్రవాహానికి అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ ప్రత్యేక బృందాలు ఎక్కడిక్కడే నిఘా ఉంచి ఎన్నికల డబ్బులను పట్టుకుంటున్నారు.

## అనుమతి తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి)

మాధ్యమాల ద్వారా ప్రచురణ గానీ, ప్రసారంగానీ చేయకూడదని పేర్కొన్నారు. ఈ సమయంలో రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఈనెల 28 సాయంత్రం 5 గంటల వరకే ప్రచార అనుమతి ఉందని, ఆ తర్వాత సైలెంట్ పీరియడ్ అమలులో ఉంటుందని అన్నారు. ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్ ప్రసారాలను ఎన్నికల కమిషన్ నిలుపుదల చేయవలసిందిగా ఆదేశించిందని తెలిపారు. ఇది ఉల్లంఘించిన వారిపై 1951, ఆర్టికల్ 126 ఎన్నికల నియమ నిబంధన అనుసరించి ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు తమ ప్రచారంలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా అభ్యంతరకరమైన ఎస్ఎంఎస్, బల్క్ ఎస్ఎంఎస్‌లను పంపరాదని తెలిపారు. అదేవిధంగా ఎస్ఎంఎస్‌లు పంపడానికి అయ్యే ఖర్చులను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 48 గంటల నిశ్శబ్ద వ్యవధిలో రాజకీయ స్వభావం గలఎస్ఎంఎస్ ప్రచారాలను నిషేధించాలని, అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఈ ఆదేశాలపై అప్రమత్తంగా ఉంటూ నిశ్శబ్ద సమయంలో పోలింగ్ ముగిసేంతవరకు సంక్షిప్త సందేశాలను పంపరాదని పేర్కొన్నారు. నిశ్శబ్ద సమయంలో స్టార్ క్యాంపెయినర్లు, ఇతర రాజకీయ నాయకులు పత్రికా సమావేశాల నుద్దేశించి ప్రసంగించడం, ఎన్నికల ఇంటర్వ్యూలు, సమీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరం అన్నారు. ఈ సమాచారాన్ని అన్ని రాజకీయ నాయకులు, వారి ప్రతినిధులకు, కార్యకర్తలకు తెలియజేయవలసిందిగా తెలుపడం అయినది.

## కాంగ్రెస్‌వి అన్నీ బూటకపు వాగ్దానాలు

(మొదటిపేజీ తరువాయి)



ఖాయం. అని విమర్శించారు. అమృత్ సిటీ పాలమూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉపాధి కల్పించే విధంగా కాలుష్యం లేని పరిశ్రమలను తీసుకొస్తాను, ఐదు ఎకరాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను తెచ్చి ఇవ్వకులకు ఉద్యోగ స్కిల్స్ డెవలప్మెంట్ శిక్షణ ఇప్పిస్తాను అని ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎమ్మెల్యే టాక్స్ అనేది లేకుండా చేస్తా. ప్రతి వ్యాపారి ప్రతి దుకాణ గారు ఎవరి ఫోటో పెట్టుకునే అవసరం లేదు అన్నారు. ఇప్పటికే భూ కబ్జాలు దౌర్జన్యాలు చేసింది ఎవరయ్యా బీసీ మంత్రి కాదా అని ప్రశ్నించారు. ఈ మంత్రి బీసీ మంత్రి అంట బీసీ సంఘాలు బీసీ నాయకులు అంతా ఈయనకు అండగా ఉండాలంట అని వ్యాఖ్యానించారు. ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేసిన ఐదు సంవత్సరాలు మంత్రిగా చేసి బీసీలను భూమిలే కదా కబ్జా చేసింది నాయనా బీసీలపైనే కదా నువ్వు కేసులు పెట్టింది ఇది సరిపోదా అంటు మడ్డిపడ్డాడు. భారతీయ జనతా పార్టీకి ఓటేసి గెలిపిస్తే ఒక బీసీ ముఖ్యమంత్రి అయ్యే అవకాశం బీజేపీ కల్పించింది అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బిజెపి కార్యకర్తల కృషితో రెండున్నర సంవత్సరాలు బిజెపి ఎమ్మెల్యే పదవి అనుభవించి భారతీయ జనతా పార్టీని మోసం చేసి కాంగ్రెస్ లో పోయి కుచ్చుటోపి పెట్టుకొని పాలమూరు ప్రజలకు టోపీ పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడకుల బాలరాజు, జిల్లా అధ్యక్షుడు వీర బ్రహ్మచారి, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ వర్ధన్ రెడ్డి, క్రిష్యా నాయక్ అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నారాయణ యాదవ్, జాజం సుబ్రహ్మణ్యం, రమేష్, జయశ్రీ లక్ష్మీదేవి పద్మ వేణి, రామాంజనేయులు, చెన్న వీరయ్య తదితరులు ఉన్నారు.

## ఎవరి కనుసన్నల్లో పనిచేస్తున్నట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఓ క్లుప్తమైన నివేదికను జిల్లా ఎన్నికల అదికారికిపంపి చేతులు దులుపు కున్నారు.ఎన్నికల సందర్భంగా వచ్చే వివాస్పద అంశాలపై వీడియో గ్రఫీ చేస్తూ విచారణ జరుపుతుండగా ఈ అదికారి మాత్రం అక్కడ ఉన్న స్టాక్ వివరాలు ఆయన చూపించిందే వేదంగా మార్చి వేస్తూ ఎలాంటి ఫోటోలు గానీ వీడియో గ్రఫీ కాని చేయించక పోవడం సదరు అదికారి నిర్లక్ష్యమా? నిందితులను రక్షించేందుకు చాకచక్యమా అన్న ప్రశ్న ఉదయిస్తున్నది. విచారణ అనంతరంకూడా వివరాలు అందించడంలోనూ దుకాణంకు సీల్ వేసే సమయంలోనూ ఎలాంటి ఆధారాలులేకుండా చేశారు.ఎన్నికల కమీషన్ అదికారులు ప్రశ్నించిన తర్వాత మొక్కుబడిగా ఓ ఎస్ఐ మరో కానిస్టబుల్ ను పంపి అక్కడ నిలబెట్టి ఫోటోలు తీసి ఎన్నికల అదికారులకు పంపించిడం ఆయన పనితనానికి నిదర్శనంగా పేర్కొంటున్నారు. నిజంగా నిజాయితీగా విచారణ జరిపి ఉంటే ఎందుకు గుట్టుగా చేశారు. సీల్ చేసినప్పుడు ఎందుకు ఫోటో వీడియో గ్రఫీ చేయలేదు ? ఎందుకీ దాగుడు మూతలుఅన్న ప్రశ్న ఉదయిస్తున్నది. ఈ విషయంలో జిల్లా ఎన్నికల అదికారి సమగ్ర విచారణ జరపాల్సి ఉందన్న అభిప్రాయం కూడా వ్యక్త మవుతున్నది.

***రికవరీ మాయాజాలం..***

జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన సదరుఅదికారి రికవరీ విషయం కూడా వివరాలు వెల్లడించిన దాఖలాలు లేవు. నామ మాత్రంగా రికవరీ అయినట్లు అడిగితేచూపించేందుకు కాకిలెక్కలుతయారు చేసి ఉంచినట్లుకూడా ఆరోపణలున్నాయి. అసలు ఎక్సైజ్ అధికారి తరలిన మద్యం గురించి చెపుతున్న లెక్కలే తేడా ఉండగా రికవరీ కూడా అదే స్థాయిలో ఉంది. మద్యం తరలించిన వాహనాలను అదికారి గుర్తించారా? ఎన్ని వాహనాలను సీజ్‌చేశారు? మద్యం తరలింపు సందర్భంలో భాగస్వాములైన వారి వివరాలు సేకరించారా? ఎంతమందిపై కేసులునమోదుచేశారు. ఏ గ్రామానికి మద్యం తీసుకువెల్లిందన్న వివరాలు తెల్సుకున్నారా? ప్రదానరోడ్డుపై పట్టపగలుగా వీదిలైట్లవెలుగులో రోడ్డు వెంబడి ఉన్న సిసి కెమెరా పుటేజీలు చూశారా అన్న ప్రశ్నలకు ఎక్సైజ్‌శాఖనుండి సమాధానాలు రావల్సి ఉంది.

***దీర్ఘకాలంగా తిష్ట పలు ఆరోపణలు..***

నాగర్‌కర్నూల్‌లో దీర్ఘకాలంగా తిష్టవేసి ఉన్న ఓఅధికారి విధినిర్వహణకాన్న ఇతరకార్యక్రమాలకే ప్రాధాన్యత ఇస్తుంటారని జిల్లా ఉన్నతాధికారుల నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకూ టాక్‌ఉంది.ఇక్కడ ఉండే అధికార పార్టీనేతలకు అవసరసమయంలో సహాయంచేస్తూ వారి పరపతితో కాలంనెట్టుకు వస్తున్నట్లు ఇక్కడికి వచ్చిన ఉన్నతాధికారులుకూడా రాజకీయపరపతితో ఉన్న సదరు అధికారిపై చర్యలకు వెనకడుగు వేస్తున్నట్లు తెల్సింది. నాగర్‌కర్నూల్‌లో మద్యం దుకాణంలో మద్యంతాగి మరణించినా, ఎన్‌ఫోర్స్‌మెంటు అదికారులు నకిలీ మద్యం అన్న అనుమానంతోకేసు చేసినా ఈ అదికారి మాత్రం ఆతర్వాత దానికి సంబందించిన వివరాలు గుట్టుగా ఉంచుతారన్న ఆరోపణలున్నాయి. కరోనా కాలంలోనూ ప్రస్తుం భారీ ఎత్తున మద్యం తరలించిన వ్యకికుటంభానికిసంబందించి సీజ్ చేసిన దుకాణంలో రాత్రివేళల్లో మద్యం తరలించినట్లు ఆరోపణలువచ్చినా తనకీచేసి క్లీన్ చిట్ ఇవ్వడం కూడా చర్చనీయాంశంగామారింది. తాను ఏంచేసినా అదికారపార్టీనేత మద్దతు ఉందన్న ధీమాతో సదరు అధికారి తాను ఆడిందే అటగానే గాక క్రింది స్థాయి సిబ్బందిని పైఅధికారులను కూడా లెక్క చేయకుండావ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

## మరోసారి బీఆర్ఎస్ రావాలి

(మొదటిపేజీ తరువాయి)



కోసం ప్రభుత్వం నిర్మిస్తున్న భవనం ప్రైవేటు, లీజు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇండియా, పాకిస్తాన్ పేరిట ముస్లింలను విభజించిన చరిత్ర ఎన్నంది... సరిగ్గా నెల రోజుల క్రితం బీజేపీలో ఉన్న వ్యక్తి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్నాడని ఎన్నం శ్రీనివాస్ రెడ్డిపై మంత్రి విమర్శలు చేశారు. ఇండియా, పాకిస్తాన్ పేరిట విభజన చేసి ముస్లింలందరినీ పాకిస్తాన్ వారిగా పోల్చి హిందువులంతా తనకే ఓటు వేయాలని కోరిన వ్యక్తి అని అన్నారు. ఇబ్రహీంకు ఓటేస్తే మీరు పాకిస్తాన్ వాళ్లు అన్న వ్యక్తి ఇప్పుడు ముస్లింలను ఓట్లు ఏ విధంగా అడుగుతాడని ప్రశ్నించారు. కండువా మా ర్చుకోగానే ముస్లింలపై అంత ప్రేమ పుడుతుందా అని అన్నారు. అప్పుడు మతపరంగా ఇప్పుడు కులపరంగా విడగొట్టాలని చూసు_న్నాడని అన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చారని.. వారు ముస్లిం మైనారిటీల వ్యతిరేకులని ఆయన తెలిపారు.

● రేవంత్, ఎన్నం శ్రీనివాస్ రెడ్డిలు రెడ్డి, నాన్ రెడ్డి పేరిట ప్రజలను కుల పరంగా విడదీసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కులాల పేరిట సమాజాన్ని విడదీస్తే సమాజానికి ఎలాంటి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి చరిత్ర అంతా మోసమేనని... తెలంగాణ ఉద్యమం పతాకస్థాయిలో ఉన్న దశలో టీఆర్ఎస్ వదిలి మహబూబ్‌నగర్‌లో ఎమ్మెల్యే సీటు ఖాళీ కాగానే... బీజేపీలో చేరి హిందూ ముస్లిం వివాదంతో గెలిచి కేసులు పెట్టాడన్నారు. తర్వాత సొంత పార్టీ ఏర్పాటు చేసి అంతా మోసం చేసి బీజేపీలో చేరాడన్నారు. తర్వాత చేరికల కమిటీ బాధ్యత అప్పగిస్తే... సీట్లు అమ్ముకుని ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరాడని దుయ్యబట్టారు. ముస్లిం సోదరులు, ప్రజలంతా జరుగుతున్న వ్యవహారాన్ని క్షణ్ణంగా గమనించాలని విజ్ఞప్తి చేశారు.

● తన చర్మం వలిచి చెప్పులు కుట్టచిస్తానని పీసీసీ అధ్యక్షుడు అహంకారంతో మాట్లాడుతున్నడని.. ఉద్యమం నుంచి బడుగుబలహీన వర్గాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న తనపై ఇలా దుర్మార్గంగా మాట్లాడటాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఒక్క ఇంచు భూమి కబ్జా చేస్తే కోర్టులు, మీడియా వద్దకు వెళ్లే అవకాశం ఉన్న ఈ రోజుల్లో భూములు, ఆస్తులు కబ్జా చేసేందుకు అవకాశం ఉంటుందా అని మంత్రి అన్నారు. తనపై తన కుటుంబంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహిచేది లేదన్నారు.

***రైతుబంధు ఆపించి రైతునోట్లో మన్ను కొట్టారు...***

ఓటుకు రైతు బంధుకు ఏం సంబంధమని రైతుబంధును ఆపించారని కాంగ్రెస్ నాయకుల తీరును మంత్రి ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, బీసీబంధు, దళితబంధు వంటి పథకాలన్నీ అప్పటికే ఉన్న పథకాలని వాటిని ఆపి ఏం సాధిస్తారని అన్నారు. రైతుబంధు రాకుంటే రైతుల పంట పెట్టుబడి పరిస్థితి ఏంటన్నారు. రైతుసోదరులారా... రైతుబంధు ఆపారంటేనే మీపై కాంగ్రెస్ నాయకులున్న కుట్రను అర్థం చేసుకోవాలన్నారు. మూడోసారి కేసీఆర్ సీఎం అవుతారని.. పెంచింది కలుపుకుని డిసెంబర్ 3 తర్వాత రైతుబంధు ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు తనపై తన తల్లిదండ్రులపై దుర్మార్గంగా మాట్లాడుతున్నారని... అంతా ప్రజలు గమనిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన తాను గత పదివేలుగా పేదల పక్షాన ఉండి పని చేశారని అందుకే ప్రజలంతా తనకే అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధమయ్యారని మంత్రి పేర్కొన్నారు. ప్రజలంతా అప్రమత్తం కాకుంటే వందేళ్లు వెనక్కి పోతామని అన్నారు. సీఎం కేసీఆర్ హామీ ఇచ్చినట్లు మంచి మెజారిటీతో గెలిపిస్తే తనకు మరింత ఉన్నత పదవి లభిస్తుందని ఈ ప్రాంతానికి మరింత సేవ చేసే అవకాశం కలుగుతుందన్నారు. మాజీ మంత్రి చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, బీఆర్ఎస్ కేవీ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల ప్రకాష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే ధ్యేయంగా పని చేయాలి : జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లీ అనిరుద్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్:** జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లీ అనిరుద్ రెడ్డిని గెలుపే ధ్యేయంగా పని చేయాలని నవాబ్ పేట మండల కేంద్రము లో,దయపంతుల పల్లి, కొండాపూర్,రుద్రారం, యన్మన్ గండ్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యువత అధిక సంఖ్యలో పాల్గొని జై కాంగ్రెస్ నినాదాలు చేస్తూ చివరిరోజు చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ముఖ్య కార్యకర్తల సమావేశంలో మల్లు రవి మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల పాటిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని చేతి గుర్తుకు ఓటు వేయాలని క్రమశిక్షణ గల కార్యకర్తగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామచంద్రయ్య టీపీసీసీ స్పోక్స్ పర్సన్ జహీర్ మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహ చారి బంగ్లా రవీ రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గం, మండల నాయకులు యూత్ కాంగ్రెస్, %చీూఖ×%,గ్రామ నాయకులు , అభిమానులు పాల్గొన్నారు.

## వేముల గ్రామంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న జిఎంఆర్



**మూసాపెట్ మేజర్‌న్యూస్:** మండలంలోని వేముల గ్రామంలో మండల అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అన్ని గ్రామాలలో ర్యాలీ నిర్వహించి వేముల గ్రామంలో నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వేముల గ్రామ ప్రజల ఆశీస్సులు తో నన్ను దీవించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి శేఖర్, మాజీ జెడ్పిటిసిలు బలనార్సిములు, రమన్ గౌడ్, వేముల ఎంపిటిసి యాట సత్యనారాయణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,%ఎ% సుధాకర్, వెంకటయ్య, చక్రపూర్ లక్ష్మీనారాయణ,నిరంజన్, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నార

## కరాటేలో ప్రతిభ కనబరిచిన బ్రిలియంట్ విద్యార్థులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణానికి చెందిన బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు ఆదివారం జడ్చర్లలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వివిధ విభాగాల్లో పతకాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ రేణుదర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ తో పాటు డైరెక్టర్లు లక్ష్మా రెడ్డి, వెంకట్ రెడ్డిలు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



**వంగూరు మేజర్ న్యూస్.** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల బీసీ కమిటీ ఆధ్వర్యంలో పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జువ్వ కృష్ణయ్య మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. పూలే ఆశయాలను కొనసాగిద్దామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు ఈడమోని తిరుపతయ్య ముదిరాజ్ సంఘం నాయకులు చంద్రయ్య ఎర్రవోలు శ్రీనివాసులు శాలివాహన సంఘం మండల అధ్యక్షులు దశరథం కుల సంఘాల నాయకులు జనార్ధన్ సైదులు తిప్పరెడ్డిపల్లి రమేష్ వగ్గు నారాయణ కర్నాటి గెలవయ్య జయప్రసాదరావు సాయిలు హనుమంతు తాండోజురవి కమలాకర్ సత్యనారాయణ స్వామి అంజి సురేష్ గువ్వా శివశంకర్ కృష్ణ సైదులు మోహన్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు ఈ ప్రాంత అభివృద్ధికి మలుపు

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించండి
- కాంగ్రెస్ యువ నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి భారీ బైక్ ర్యాలీ





**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ గెలుపు ఈ ప్రాంత అభివృద్ధికి మలుపు అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాయితి ఆశాదిత్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాండ్ర గ్రామం నుండి ఒక వెయ్యి బైకులతో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా యువ నాయకుడు ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా ఉండి సుభిక్ష పాలన అందించిందన్నారు, అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి జరిగిందన్నారు, ఈ ప్రాంతంలో కాంగ్రెస్ హయాంలోనే చేసిన అభివృద్ధి కనిపిస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసింది శూన్యమన్నారు, ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్న బిఆర్ఎస్, బీజేపీ నాయకులు మళ్లీ ప్రజల ముందుకు వచ్చారని ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో నియోజవర్గంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా కనిపిస్తుందన్నారు, కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందన్నారు, విద్య, వైద్యం, ఉపాధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారన్నారు, ఈ ప్రాంతానికి సరైన నాయకుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అని, అన్ని హంగులతో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు, ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మీ అమూల్యమైన ఓటు వేసి బారి మెజార్టీతో కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించాలని ఆశాదీప్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎటువంటి ప్రలోభాలకు లోబడకుండా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**ఐజ మేజర్ న్యూస్ :** గురువారం రోజున జరగబోయే పోలింగ్ కు ముందు రోజు అధికార పార్టీవారు ఎలాంటి ప్రలోభాలు చేసినా మీరు లొంగకుండా సరైన వ్యక్తికి మీ ఓటు వేసి అల్లపూర్ ను ప్రగతి మార్గంలో తీసుకెళ్లాలని విలేకరుల సమావేశం నిర్వహించి ప్రజలకు పిలుపునిచ్చారు.60 వేల ఓటర్లు ఉన్న ఐజను కచ్చితంగా రెవెన్యూ డివిజన్ చేయాలని ఇంతవరకు ఎందుకు చేయలేదని నిలదీశారు సంపత్ కుమార్ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా అయిజను రెవెన్యూ డివిజన్ చేసి చూపిస్తారని, 5 లో ఉండాల్సిన డిగ్రీ కాలేజ్ ని శాంతినగర్కు మార్చారని ఐజ మండలం కు కచ్చితంగా డిగ్రీ కళాశాలలో తీసుకొస్తారని, అలాగే విద్యార్థులకు ఆటలకొరకు మినీ స్టేడియంను ఏర్పాటు చేయిస్తారని, మీరు తప్పకుండ సంపత్ కుమార్ కి ఓటు వేసి గెలిపించాలని తెలిపారు అలాగే మొన్న పోస్టల్ బ్యాలెట్ లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎన్నో సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని ఈ సందర్భంగా విన్నవించారు ప్రస్తుతం సంక్షేమ పథకాలను చెప్పి కేవలం కార్యకర్తలకు వాళ్ళ కార్యకర్తలకు మాత్రమే అందించుకుంటూ ప్రజలందరికీ ఇస్తున్నామని చెప్తున్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఖచ్చితంగా ప్రతి ఒక్కరికి టిఆర్ఎస్ కార్యకర్తలు కావచ్చు వారి ఏ పార్టీ అయినా సంబంధం లేదు కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది ప్రతి ఒక్కరికి ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు కావున ఓటర్లు ఇది గుర్తుంచుకొని సంపత్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించి అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్కు అధికారం ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## కౌకుంట్లలో కాంగ్రెస్ బహిరంగ ర్యాలీ





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గల్లి ,గల్లి, తిరుగుతూ మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, యువకులతో కలిసి భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జీ.మధుసూదన్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ మేనిఫెస్టో గురించి, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జీ.మధుసూదన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషన్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## మండలంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలో మంగళవారం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా మండలంలోని కొండారెడ్డిపల్లి పోల్కంపల్లి చౌదర్పల్లి డిండి చింతపల్లి వంగూరు తుమ్మలపల్లి సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ సోమ నరసయ్య ఎస్సై కురుమూర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే జీవితం అందరికి ఆదర్శం



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** మంత్రి శ్రీనివాస్ గౌడ్ క్యాంప్ కార్యాలయం ఆవరణలో మంగళవారం బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 133వ వర్ధంతి నిర్వహించారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబాపూలే సమ సమాజంలో సమాజానికి దూరంగా ఉన్న అందరికీ అక్కున చేర్చుకొని పాఠశాలలను మరియు సమాజంలో ఉన్న వ్యత్యాసాలను రూపుమాపేడని అలాంటి మహాత్మా జ్యోతిబాపూలే ఆదర్శాలను అందరూ గ్రహించాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్, జేపీఎస్సీ రవికుమార్, కోదండపాణి ,సత్యం యాదవ్, మల్లికార్జున్, ఆన్సర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## బలగాలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు

### - జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ లిజిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు తెలంగాణలో రాష్ట్రంలో నవంబర్ 30 వ తారీకు అసెంబ్లీ ఎన్నికల ఉన్న నేపత్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కి 2203 జనరల్ ఎలక్షన్ భద్రత నిమిత్తం వివిధ రాష్ట్రాల నుండి అనగా కర్ణాటక నుండి 850 మంది హోంగార్డు లు , ఆంధ్ర ప్రదేశ్ నుండి 10 మంది కానిస్టేబుల్ ,10 మంది హోంగార్డ్స్ , ఇండో టిబెటన్ బోర్డర్ నుండి 180 మంది , యు.పి నుండి 904 మంది , సి.ఐ.డి నుండి 13 మంది ఇన్స్పెక్టర్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ నుండి ఒక డి.యస్.పి. తెలంగాణ పోలీస్ అకాడెమీ నుండి ఒక ఏ.డి.డి.యల్.ఎస్.పి., టి.ఎస్.ఎస్.పి నుండి 42 మంది ,మరియు నాగర్ కర్నూల్ జిల్లాకి చెందిన 646 మంది , మొత్తం 2710 (ఎస్.పి -01, అడిషనల్ ఎస్ పి -02 , %ఇుర్రా -06 , జ×్రా -22 , ౼×-38 ౹ూౣ×/ుజ - 144 ,౹ాజ -1535, ు+%-962 ) మందినీ నాగర్ కర్నూల్ జిల్లాలో ఎలక్షన్ డ్యూటీ కి వాడుకోవడం జరుగుతుంది అని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పోలీస్ బలగాల తోటి మీటింగ్ నీ ఏర్పాటు చేసి వచ్చిన పోలీస్ ఫోర్స్ నీ మన జిల్లాలో ఉన్న అన్ని పోలింగ్ స్టేషన్ లకు పంపడం జరిగింది అని అలాగే ఎలక్షన్ లో ఏ విధంగా డ్యూటీ లు చేయాలి ,ఎలక్షన్ రోజు ఏ విధమైన భద్రత కల్పించాలి అని కేంద్ర రాష్ట్ర బలగాల ఆఫీసర్స్ కి మరియు మెన్ అందరికీ దిశ నిర్దేశాలు చేసి , సూచనలు సలహాలు ఇచ్చారు

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని కొండేరు గ్రామంలో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఇటిక్యాల ఎస్ఐ అశోక్ బాబు కతనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కొండేరు గ్రామానికి చెందిన తెలుగు శ్రీను 40 సంవత్సరాలు సోమవారంతాను కవులు వేసుకున్న బావిలో చేపలు పట్టడానికి వెళ్లివల్ల కు చిక్కుకొని మృతి చెందాడని తెలిపారు మంగళవారం పోస్టుమార్టం కొరకు జోగులాంబ గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమన్నారు. అన్న బీచ్పల్లి కథనం మేరకు ఫిర్యాదు స్వీకరించామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### - టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు రవి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అద్యధిక మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రానికి చేరుకున్నవారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో బుడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజల అభ్యున్నతి కోసం వారికి మేలు చేసే విధంగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ఏర్పాటు చేశామని కానీ నేటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో బలహీన వర్గాల సంగతి మరచి బి ఆర్ ఎస్ కార్యకర్తల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. బి ఆర్ఎస్ ఎన్ని కుతంత్రాలు చేసిన ప్రజల హృదయాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని బలంగా ఉందని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణా సౌకర్యం, యువతకు రెండు లక్షల ఉద్యోగాల వరకు భర్తీ చేస్తామని ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు చేస్తామని పెళ్లి చేసుకున్న మహిళలకు లక్ష రూపాయలనగదుతో పాటు తులం బంగారం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిభా పూలేకు ఘన నివాళులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలంలో మున్సిపాలిటీలో కొత్త బస్టాండ్ కూడలిలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ అధ్యక్షతన మహాత్మా జ్యోతిభాపూలే వర్ధంతి సందర్బంగా అయన చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్బంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగు శ్రీధర్ మాట్లాడుతూ ఆ కాలములో స్త్రీలకు చదువు అవసరం లేదని సమాజములో ఇంటికే పరిమితము కావాలని బ్రాహ్మణుల ఆదేశాలు ఉండేవి. కాని పూలే వారిని ఎదిరించి దేశంలో మొట్ట మొదటిగా తన భార్య సావిత్రి భాయ్ పూలేకు చదువు చెప్పి తన చేత పాఠశాల పెట్టి ఎన్నో సామాజిక రుగ్మతలను, అంటరాణి తనాన్ని రూపామపాడని మాట్లాడారు. ఈ కార్యక్రమములో బుడగ జంగాల జిల్లా నాయకులు మారెప్ప, రాజు ఎమ్మార్పీఎస్, మండల అధ్యక్షులు నాగరాజు మాదిగ, సీనియర్ నాయకులు అయ్యన్న, జగన్, సుందర్ రాజు, బిఆర్ఎస్ నాయకులు యోబు, ఏలీయాజర్ బోయహక్కుల నాయకులు రవి, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాతను ఆదరిద్దాం, బిఆర్‌యస్‌ను గెలిపించుకుందాం

### - దేవరకద్ర నియోజకవర్గ బిఆర్‌యస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**కొత్తకోట. మేజర్ న్యూస్ :** ఈనెల 30వ తేదీ గురువారం జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మన దేవరకద్ర నియోజకవర్గ బిఆర్‌యస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మంగళవారం కొత్తకోట మున్సిపల్ కేంద్రంలోని పట్టణ చౌరస్తాలో ఏర్పాటుచేసిన రోడ్ షోలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 60 ఏళ్లలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలను అభివృద్ధిని ఈ 10 సంవత్సరాల కాలంలో చేసి చూపించిన ఘనత మన ముఖ్యమంత్రి కెసిఆర్ దే నాని, బడుగు బలహీన వర్గాలకు రైతాంగానికి మహిళలకు వికలాంగులకు చేయూతనిచ్చిన ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ పై తెలంగాణ ఏక పక్షంగా తన అభిమానాన్ని చాటుకోబోతోందని, మూడో సారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించి, కేసీఆర్ ని హ్యాట్రిక్ సీఎం చేయాలని తెలంగాణ ప్రజలు మానసికంగా సిద్దమయ్యారని, ప్రచారంలో కష్ట పడ్డ బీఆర్ఎస్ శ్రేణులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు. ఈ స్ఫూర్తిని చివరి వరకు కొనసాగించి బీఆర్ఎస్ కు భారీ విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణను సాధించి, అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్ ను హ్యాట్రిక్ సీఎంగా ఆశీర్వదించాలని మరొక్క సారి కోరుతున్నాని కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుంద్రాతి వామన్ గౌడ్ కొత్తకోట మాజీ జెడ్పిటిసి సభ్యులు పొగాకువిశ్వేశ్వర్, సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, సాక బాల నారాయణ, కౌన్సిలర్లు నాగన్న, రామ్మోహన్ రెడ్డి, తిరుపతయ్య, ఖాజామైందిన్, జగన్ మోహన్ రెడ్డి, అయ్యన్న, సుభాష్, వినోద్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రచారం చివరి రోజైన మంగళవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేవరకద్ర నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన. అడ్డాకుల మండలంలోని వివిధ గ్రామాలలో సిసి రోడ్లు, బిటి రోడ్లు, పూర్తి చేయడం జరిగిందని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, వంటి పథకాలను అమలు పరిచి గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారని ఓటర్లకు వివరించారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డికి మద్దతుగా ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ నాగార్జున రెడ్డి, ఉద్యమ నాయకులు పొన్నకల్ మహమూద్, చంద్రమోహన్ రెడ్డి, నరేందరా చారి, దాసరి శ్రీనివాస్ యాదవ్, పెద్ద మునగాలచేడు, కందూరు, గుడిబండ, పొన్నకల్ గ్రామాల సర్పంచులు విజయలక్ష్మి, శ్రీకాంత్, భాస్కర్ నాయుడు, కల్పన, ఎంపిటీసీలు రంగన్న గౌడ్, చంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, రైతుబంధు మండల కన్వీనర్ తిరుపతిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, నాయకులు దేవేందర్ రెడ్డి, విజయ కుమార్ రెడ్డి, ఎలుసరి బాలరాజు, జహంగీర్ గోరి, బొడ్డు రమేష్, పురేందర్ రెడ్డి, చాకలి శ్రీనివాసులు, మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశా... ఆదరించండి..

### - బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి వి శ్రీనివాస్ గౌడ్





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గతంలో ఎన్నడూ లేనివిధంగా గత పదేళ్లలో మహబూబ్ నగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, అభివృద్ధి సంక్షేమం పట్ల అంకితభావంతో ఉన్నామని అందుకే మరోసారి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి,మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎస్వీఎస్ మెడికల్ కళాశాల సిబ్బందిని కలిసి తనకు అండగా నిలబడాలని అభ్యర్థించారు. శ్రీనివాస్ గౌడ్ పదేళ్ల పాలనలో జిల్లా కేంద్రంలో అద్భుతమైన రోడ్లు, పార్కులు, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ, కెసిఆర్ అర్బన్ ఎకో పార్క్, ఐటీ టవర్, అమర్ రాజా పరిశ్రమ వంటి అభివృద్ధి పనులు ఎన్నో జరిగాయని ఎస్వీఎస్ మెడికల్ కళాశాల డైరెక్టర్ రామిరెడ్డి తెలిపారు. మంత్రికి తాము తమ సిబ్బంది ఎల్లవేళలా వెన్నంటి ఉంటామని పేర్కొన్నారు

## భారీ బందోబస్తు మధ్య పోలింగ్

### - జోగులాంబ గద్వాల డి.ఎస్.పి వెంకటేశ్వర్లు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఈనెల 30వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జోగులాంబ గద్వాల డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు. నియోజకవర్గంలోని 400 మంది సివిల్ పోలీసులు 900 మంది కేంద్ర బలగాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలోని క్యూఆర్టి 12 టీంలను అదనంగా ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా నియోజకవర్గంలో అల్లర్లు సృష్టించిన చోట ఈ బలగాలను ఉపయోగించడం జరుగుతుందన్నారు. అల్లంపూర్ నియోజకవర్గం లోని జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ ఎస్పీ రవి ఆధ్వర్యంలో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అలాగే డిఎస్పి లింగయ్య నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు పోలింగ్ ఓట్లపై బందో బస్తుపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. అలాగే ప్రతి పోలీస్ స్టేషన్కు ఒక సీఐ పోలింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక విధులు నిర్వహిస్తారన్నారు. ఎక్కడైనా నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలోని ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా శాంతియుతంగా ఓటును వినియోగించుకోవాలని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తెలిపారు. ఏ పార్టీ నాయకులైన ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే పార్టీ వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## అభివృద్ధి దేయంగా పనిచేసిన వ్యక్తిని ఆశీర్వదించండి

గోపాలపేట మేజర్ న్యూస్ : అభివృద్ధి దేయంగా పనిచేసి వనపర్తి జిల్లాను సస్యశ్యామలంగా అభివృద్ధి చేసిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని ఆశీర్వదించాలని నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి అన్నారు మంగళవారం గోపాల్పేట మండలంలో చివరి రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతమంతా సాగునీరు లేక వలసలు వెళ్లేవారని భూములు చెట్లు చేమలతో దర్శనమిచ్చేవని నేడు ఈ ప్రాంతమంతా సాగునీరు రావడంతో భూములు కావున మీ అమూల్యమైన ఓటును వేసి మంత్రి నిరంజన్ రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు ఆమె వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

# ఒక్క అవకాశమివ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### - బిజెపి నాయకుల ర్యాలీ - బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఒక్క అవకాశమివ్వండి కల్వకుర్తి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి మాట్లాడుతూ ఐదుసార్లు ఓడిన ప్రజల కోసం ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై పోరాటం చేశానని అవకాశం ఇవ్వాలని వేడుకున్నారు, ఈసారి అవకాశం ఇవ్వకుంటే రాజకీయాలకి దూరంగా ఉంటానని భాగోద్వేశంతో మాట్లాడారు, అందరికీ ఇచ్చారు అవకాశం ఒక్కసారి నాకు ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దన్నారు, కేంద్ర నిధులతోనే గ్రామాల, పట్టణాల అభివృద్ధి జరుగుతుందన్నారు, బిజెపిని ప్రజలు ఆదరించాలని బిజెపితోనే ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందన్నారు, ఐదుసార్లు ఓటమి చెందిన ప్రజలు తన వైపే ఉన్నారని నమ్మకంతో ఆరోసారి మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించాలని కోరారు, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బిజెపినీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గ ప్రసాద్, కృష్ణ గౌడ్, రాఘవేందర్ గౌడ్, నరసింహ, రాజేందర్, నర్సిరెడ్డి, శేఖర్ రెడ్డి, రవి గౌడ్, రామ్ రెడ్డి, నరేష్ చారి, నరేష్ గౌడ్, పర్వతాలు, కిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### - జిల్లా వ్యాప్తంగా పరిధిలో 144 సెక్షన్ అమలు - జిల్లా ఎస్పీ రితిరాజ్



**గద్వాల మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు -2023 సందర్భంగా నవంబర్ 30న పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు 28 (మంగళవారం) సాయంత్రం 5 గంటల తరువాత నుంచి, డిసెంబర్ 1 (సోమవారం ) ఉదయం 7 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో ఉన్న 593 పోలింగ్ స్టేషన్స్ లలో 65 రూట్ లలో సుమారు 1200 మంది జిల్లా, కేంద్ర , యుపిఎస్పి, కర్ణాటక పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికరితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, రూట్ మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్ (క్యూఆర్టి), స్ట్రయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేసి, ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞాప్తి చేశారు. జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబంధించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై, ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ జరిగే రోజు పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అంతరాయం కలిగించే ఏదైనా మండే పదార్థాం ఉదాహరణకు టపాకాయలు లేదా ఇతర పదార్థాలను తీసుకెళ్లరాదన్నారు. పోలింగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్ల యాజమానులు బయటి వ్యక్తులను ఎవ్వరిని అనుమతించకూడదని అలాగే పోలింగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన వారి ఇండ్ల యాజమానులకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయన్నారు. 28న సాయంత్రం 5 నుండి డిసెంబర్ 4న ఉదయం 6 గంటల వరకు ప్రతీ ఒక్కరు తూచ తప్పకుండా ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. నిబంధనలను ఏ పార్టీవారయిన, ఏ వ్యక్తులు అయిన ఉల్లంఘించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

### - 80 సమస్యాత్మక పోలీస్ స్టేషన్ లు గా గుర్తింపు - పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు

### - రిటర్నింగ్ అధికారి శీను నాయక్




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నవంబర్ 30వ తేదీన నిర్వహించే కల్వకుర్తి నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కల్వకుర్తి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ తెలిపారు. మంగళవారం కల్వకుర్తి తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తలకుర్తి నియోజకవర్గంలో 262 పోలింగ్ బూతులు ఉన్నాయని అందులో 80 పోలింగ్ బూతులు సమస్యత్మక. పోలింగ్ బూతులుగా గుర్తించామన్నారు. నియోజకవర్గంలో రెండు లక్షల 41 762 మంది ఓటర్లు ఉండగా 262 పోలింగ్ బూతులకు గాను 655 ఈవీఎంలు వచ్చాయని, అందులో సి వి 328 వీవిపి 367 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బంది ఒక పీవో, ఏపీఓ, ఇద్దరు ఓపిఓలు ఉంటారన్నారు. నియోజకవర్గంలో 50 మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని, వెబ్ కాస్టింగ్, ఇద్దరు వాలంటీర్లు, వీల్ చైర్ 156, అంగన్వాడి ఆధ్వర్యంలో వికలాంగులకు ఆటోల ఏర్పాటు చేశామన్నారు, హెూమ్ ఓట్ హక్కు కోసం 102 మంది అప్లై చేశారని 94 పోలయ్యానీ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం 1504 మంది చేసుకున్నారని తెలిపారు పోలింగ్ నిర్వహణ కోసం 2140 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని అందులో పోలీస్ లు 17 మందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు.5 ఉమెన్ పోలింగ్ స్టేషన్, యూత్ పోలింగ్ బూత్, పిడబ్ల్యుడి పోలింగ్ బూత్, మోడల్ పోలింగ్ బూత్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2,36,833 ఓటర్ స్లిప్పులను 98% పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నాటి నుండి 822,450 రూపాయలను సీజ్ చేయడం జరిగిందని, 43 వేల 252. 910 లిక్కర్లు సీజ్ చేయడం జరిగిందన్నారు. 12 ఎఫ్ఆర్ లను చేశామని అందులో 6 లిక్కర్, ఒకటి వెహికల్ అనుమతి ,ఒకటి %ఎషె% వైలెన్స్, నాలుగు మీటింగ్ అనుమతులు వాటిపై జరిగిందన్నారు. నేటినుండి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుండి ఎలాంటి ప్రచారానికి అనుమతి లేదని రిటర్నింగ్ అధికారి తెలిపారు, నవంబర్ 30 వ తారీకు పోలింగ్కు బుధవారం మెటీరియల్ కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం కళాశాలలో అందజేయడం జరుగుతుందని పోలింగ్కు 77 బస్సులు ఏర్పాటు చేశామన్నారు అలాగే 103 పోలింగ్ బూతులు నాగర్ కర్నూల్ జిల్లాలో 159 పోలింగ్ బూతులు రంగారెడ్డి జిల్లాలో ఉన్నాయన్నారు.నవంబర్ 30వ తేదీన పోలింగ్ ముగిసిన తర్వాత రంగారెడ్డి జిల్లాలోని సివిఆర్ కాలేజ్ మంగళపల్లి ఇబ్రహీంపట్నంలో కౌంటింగ్ ఉంటుందని శీను నాయక్ తెలిపారు సిఐ ఆంజనేయులు మాట్లాడుతూ 417 మంది పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు నుండి మూడు రోజులపాటు వైన్ షాపులు బంద్ ఉంటాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు అవకాశం ఉన్న పోలీసుల తీసుకురావాలని సీఐ తెలిపారు.

# ఎన్నికలు శాంతియుతంగా స్వేచ్ఛగా జరగాలి

## - పరిశీలకులు సంజీవ్ కుమార్ మిశ్రా

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** శాసనసభ ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుతవాతావరణంలో నిర్వహించేలా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అలాగే ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్ కుమార్ మిశ్రా, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన మెగా పోలీసు బ్రిఫింగ్ నందు అన్నారు. మంగళవారం అయన మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఎన్నికల విధులకు నియమించబడిన పోలీసు ఉద్యోగులకు ఏర్పాటు చేసిన మెగా పోలీసు బ్రిఫింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.ముఖ్యంగా పోలింగ్ రోజున పోలీస్ లు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన అన్ని సాంకేతికతలను వినియోగించుకోవాలని, సీనియర్ అధికారుల లాగా పోలీసులు పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ,పోలింగ్ కు ముందే పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలని, 100 మీటర్ల లోపు పోలింగ్ స్టేషన్లో, బయట పరిస్థితులను గమనిస్తూ ఉండాలని ,అన్ని పోలింగ్ కేంద్రాలలో సైన్ బోర్డు లు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించిన వారు తప్ప ఇతరులెవ్వరు వెళ్లడానికి వీలులేదని, ప్రతి ఒక్కరు ఐడి కార్డు తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ఎన్నికల నియమాల ప్రకారం 28వ తేదీ సాయంత్రం 5 గంటల వరకే అన్ని రకాల సభలు, సమావేశాలు, వాహనాలకు అనుమతి ఉంటుందని,5 తర్వాత 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన తెలిపారు .పోలింగ్ రోజున ఎన్నికల నిబంధనల కు లోబడి అభ్యర్థికి ప్రత్యేక అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణ లో పోలీసులు అత్యంత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన పునరుద్ఘాటించారు. పోలీసు పరిశీలకురాలు ఇళక్కియా కరుణాగరన్ మాట్లాడుతూ పోలీసులు నిష్పక్షపాతంగా విధులను నిర్వహించాలని, ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని, స్వేచ్ఛ, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా అవసరమైనప్పుడు మాత్రమే పోలీసు అధికారాన్ని ఉపయోగించాలని తెలిపారు. మహబూబ్నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు డాక్టర్ కుందన్ యాదవ్ మాట్లాడుతూ పోలీసులు ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరగకుండా చూసుకోవాలని కోరారు. ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుతంగా నిర్వహించడంలో పోలీసులు ముఖ్య పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని, పోలీసులంటే ప్రజలకు గట్టి నమ్మకం అని తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా నిర్వర్తించాల్సిన విధులకు సంబంధించి స్పష్టంగా నియమాలను ఎన్నికల సంఘం జారీ చేసిందని, ముఖ్యంగా పోలీసులు ఓపికతో వారి విధులు నిర్వర్తించాలని కోరారు. మంగళవారం 5 తర్వాత సైలెన్స్ పీరియడ్ అమల్లోకి వస్తుందని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పోలీసులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ పార్టీతో సహా ముందే వెళ్లాలని, వారి రూట్లో విధులు నిర్వహించాలని, అన్ని వాహనాలు జిపిఎస్ సిస్టంతో అనుసంధానం చేయబడి ఉంటుందని, పోలింగ్ పార్టీ, పోలీసులందరూ ఒక బృందం లాగా పని చేయాల్సిందిగా కోరారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు -2023 సందర్భంగా నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు ఈరోజు నవంబర్ 28వ తేదీ (మంగళవారం) సాయంత్రం 5 గంటల తరువాత నుంచి, డిసెంబర్ 1వ తేదీ (సోమవారం ) ఉదయం 7 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో ఉన్న 881 పోలింగ్ స్టేషన్స్ లలో 94 రూట్ లలో జిల్లా మరియు కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికరితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, రూట్ మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్ (%ు=%), స్ట్రయికింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రతి క్రింది స్థాయి సిబ్బంది మరియు ఎస్హెచ్ఓ ఓటరును ప్రలోభ పెట్టే రాజకీయ పార్టీ అందించే మద్యము డబ్బు ఇతర వస్తువులను కనిపెట్టి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి. పోలింగ్ విధులలో హోంగార్డ్ నుండి పై స్థాయి అధికారులు అందరూ నిష్పక్షపాతంగా విధులను నిర్వహించాలి. పోలింగ్ కేంద్రాల నందు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా వెంటనే సంబంధిత పై అధికారులకు తెలపాలి.

# దేవరకద్ర నియోజకవర్గంలో బైక్ ర్యాలిలో పాల్గొన్న జిఎంఆర్

## - తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇద్దాం - జి మధుసూదన్ రెడ్డి







**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు, అభిమానులతో కలిసి భారీ బైక్ ర్యాలిలో పాల్గొన్న జిఎంఆర్. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్ లో పాల్గొని,బైక్ ర్యాలీ అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు ఒక అవకాశం ఇద్దాం,మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి, తెలియజేస్తూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే...100 రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని చెప్పడం జరిగింది. మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళకు ప్రతి నెల 2500, 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం కింద ప్రతి నెల 15,000 లు, 12,000 కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్, గృహ జ్యోతి పథకం ప్రతి ఇంటి కి అవసరాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ , ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఇంటి స్థలం గృహ నిర్మాణానికి ఐదు లక్షలు అందించనున్నారు, యువ వికాసం పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు మరియు, చేయుత పించను, మరియు ఆసరా పింఛన్, కింద 4000 రూపాయలకు పెంపు కల్పించడం జరిగిందని కార్నర్ మీటింగ్ లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరిన దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జీ.మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అరవింద్ కుమార్ రెడ్డి, మరియు దేవరకద్ర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , నాయకులు,కౌకుంట్ల మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రచార పర్వం.. మూగబోయిన మైకులు

## - ప్రలోభాలకు తెర? - మండలంలో 36 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు - ఓటు హక్కు ఉన్న 31,05 1 మంది

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండలంలో ఎన్నికల ప్రచారం ముగిసింది. నెల రోజులపాటు ఎన్నికల ప్రచారాలలో భాగంగా గ్రామాలలో ఆయా పార్టీల జెండాల రెపరెపలు, కళాకారుల ఆటపాటలు, హోరెత్తించిన మైకులు రెస్ట్ తీసుకుంటున్నాయి. కాంగ్రెస్, బి ఆర్ఎస్ ,బిజెపి, స్వతంత్ర అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు మంగళవారం ఐదు గంటల వరకు ఎన్నికల ప్రచారాలకు తెరపడింది. ఆయా పార్టీలు ప్రలోభాలపర్వాన్ని తెరలేపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చిందని ఎన్నికల అధికారులు తెలిపారు. మండలంలో 36 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో 36 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల తహసిల్దార్ కృష్ణయ్య తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా చిన్నచింతకుంటలో (6) అమ్మాపూర్( 2) పోలింగ్ కేంద్రాలను నిర్ధారించినట్లు ఆయన తెలిపారు. మండలంలో మొత్తంగా 31 వేల 51 మంది తమ ఓటు హక్కును వినియోగించు కొనున్నారని ఆయన తెలిపారు. వీరిలో మహిళలు 15 వేల 389,పురుషులు 14 వేల 456 మందితోపాటు కొత్తగా 1206 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆయన తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేపడుతున్నట్లు తహసిల్దార్ తెలిపారు.

# డబల్ ఇంజన్ సర్కార్ రావాలి సతీష్ మాదిగ



**వంగూరు మేజర్ న్యూస్ :** తెలంగాణలో డబల్ ఇంజన్ బిజెపి సర్కారు రావాలని అచ్చంపేట అసెంబ్లీ బిజెపి అభ్యర్థి సతీష్ మాదిగ అన్నారు. మండలంలోని రంగాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి సతీష్ మాదిగ ఎన్నికల్లో భాగంగా పర్యటించి మాట్లాడారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే బీసీ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇంటి నిర్మాణాలను చేపట్టనున్నట్టు తెలిపారు. మహిళా సంఘాలకు ఒక శాతం వడ్డీతో పది లక్షల వరకు రుణాలు అందజేయ నున్నట్లుతెలిపారు. వరి పంటకు 3100 మద్దతు ధరనుఇవ్వనున్నట్లు తెలిపారు. పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించనున్నట్లు తెలిపారు. బిజెపి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులు నిరుద్యోగులు పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చనున్నట్టు తెలిపారు. గత పాలకులు సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ ఈ ప్రాంతానికి చేసింది ఏమి లేదన్నారు. జరిగే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంగ్యా నాయక్ బాలాజీ ధర్మనాయక్ మండల నాయకులు భీమయ్య సైదులు జగన్మోహన్ రెడ్డి సంతోష్ యాదవ్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేద్దాం జననేతను గెలిపిద్దాం

## - బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** సార్వత్రక ఎన్నికల ప్రచారంలో భాగంగా నవాబు పెట్, మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకి వివరించి, కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మొదని పిలుపునిచ్చారు. ఎల్లుండి జరిగే ఎన్నికల్లో ఈవిఎం పై (%ం.అశీ% 2) కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని ఆయన కోరారు.మరోసారి అధికారం లోకి వచ్చి రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ముఖ్య మంత్రి కేసీఆర్ రాష్ట్రఅభివృద్ధి కోసం పనిచేసే నాయకుడిగా పనిచేస్తారని తెలీపారు.మహిళలకు మహాలక్ష్మి ద్వారా నెలకు మూడు వేల రూపాయలు, వంటగ్యాస్ సిలిండర్ల పై 400వందలకే ఇవ్వడం జరిగుతుందనీ రైతు బంధు భీమా ఫించన్లు లాంటి పథకాలను పెంచే విధంగా నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు.బీఆరెస్ అధికారం లోకి వేస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తిగా అమలు చేయడం జరిగుతుందని పేర్కొన్నారు. ఎంఎల్యే కు మహిళలు బతుకమ్మ ,మంగళ హారతి,బోనాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యంపీపీ అనంతయ్య జడ్పీటీసీ రవిందర్ రెడ్డి పీఏసీఎస్ అధ్యక్షుడు బీఆరెస్ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు మార్కెట్ చైర్మన్ మెండె లక్ష్మయ్య సంతోష్ రెడ్డి యువత అధ్యక్షుడు మెండె శ్రీనివాస్ ప్రకాష్ మధుసూదన్ రెడ్డి వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి సీనియర్ నాయకులు నాగిరెడ్డి సర్పంచ్ గోపాల్ గౌడ్ మహిళా అధ్యక్షురాలు లక్ష్మి కృష్ణ గౌడ్ ప్రకాష్ ఫాజిల్ ఫైయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపులను సీజ్ చేసిన ఎక్సైజ్ అధికారులు






**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఈనెల 30వ తేదీ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర తెలంగాణ ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు 28వ తేదీ మంగళవారం ఐదు గంటలకు అల్లంపూర్ ఎక్సైజ్ సీఐ హనుమాన్ నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఉన్న 15 వైన్ షాపులను రెండు బార్లను వైన్ షాపులను బందు చేయించి సీజ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అల్లంపూర్ నియోజకవర్గం లోని ఉన్న వైన్ షాపులు ద్వారా అక్రమంగా మద్యమును తరలించిన ఆ షాపులపై చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈనెల 30వ తేదీన నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికలు జరుగుతున్నందున గ్రామాలలో ఎవరైనా అక్రమంగా మద్యము అమ్మిన ఆయా పార్టీల నాయకులు ఓటర్లకు మద్యము ను ప్రలోభ పెట్టి పంపిణీ చేస్తున్న అట్టి పార్టీల వ్యక్తులపై ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టరీత్య చర్యలు ఉంటాయని సీఐ తెలిపారు. గ్రామాలలో ఎవరైనా బెల్ట్ షాపులలో అక్రమంగా మద్యమును అమ్మినచో అట్టి వారిపై కూడా కేసు నమోదు చేస్తామని అన్నారు. ఓటర్లు నియోజకవర్గంలో ఆయా పార్టీల నాయకులు ఇచ్చే మద్యముకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును నిర్భయంగా ఓటు వేసుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు హరికృష్ణ అనంతరెడ్డి ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ఏడ్స్ దినోత్సవం సంధర్భంగా వ్యాసరచన పోటీ



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** ప్రపంచ ఏడ్స్ దినోత్సవం సంధర్భంగా పాలమూరు విశ్వవిదాల యం యూనివర్సిటి పి.జి. కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ విభాగం నుండి పి.జి. విద్యార్థిని విద్యార్థులకు ఎయిడ్స్ పై అవహణ కొరకు వ్యాసరచన, క్విజ్, పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. విశ్వ విద్యాలయంలోని విద్యార్థిని, విద్యార్థులు అందరు పాల్గొని విజయవంతం చేసారని నిర్వాహకులు తెలిపారు. వ్యాసరచన పోటీలో 30 మంది విద్యార్థులు పాలగినగా, తెలుగులో 12 మంది, ఆంగ్లం లో 8 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పెయింటింగ్‌లో ముగ్గురు వ్యక్తిగతం గా పాల్గొన్నారు. కార్యక్రమానికి నాయ నిర్ణేతలుగా డా. పి. శైలేష్, శివకుమార్ సింగ్, యం గాలెన్న, డా.బి. రవీందర్ గౌడ్, డా. జ్ఞానేశ్వర్ , డా. ఎస్.ఎన్. అర్జున్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎం.ఎ. తెలుగు, ఎం.బి.ఎ, ఎకనామిక్స్, ఫార్మసీ విద్యార్థుని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహణ ఎం ఎస్ ఎస్ డైరెక్టర్ డా. ప్రావీన , వైస్ ప్రిన్సిపల్ డా. యం. కృష్ణరావు కార్యక్రమ నిర్వహకులకు అభినందనలు తెలియజేసారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

### కౌకుంట్లలో బిఆర్ఎస్ బహిరంగ ర్యాలీ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి భారీ మెజార్టీతో గెలిపించాలని దేవరకద్ర జడ్పిటిసి అన్నపూర్ణ శ్రీకాంత్ మరియు వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని పార్టీ కార్యకర్తలు మహిళలు, గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పేదలకు మరింత లబ్ధి చేకూరే విధంగా ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారని ఎంపిటిసి కిష్టన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల నాయకులు షేక్ అబ్దుల్ జాంగిర్, తుమ్మల కిరణ్ కుమార్ రెడ్డి, బాలా చందర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్, గోవిందమ్మ, కురువ రవి, నీలి ఆంజనేయులు, వెంకటన్న, చంటి గౌడ్, సేరి శేఖర్ రెడ్డి,రాజు, బురెడ్డి రాజు,మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

## - కల్వకుర్తిలో బీఆర్ఎస్ నాయకుల బైక్ ర్యాలీ - బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ గోవర్ధన్, మనోహర్ రెడ్డి, తదితర స్థానిక నాయకులతో కలిసి కల్వకుర్తి పట్టణంలో పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దిగ్విజయంగా అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు, సాగునీరు, త్రాగునీరు అందించిన



ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ అనేక సంక్షేమ పథకాలు పేద పేద ప్రజలకు నేరుగా అందిస్తున్నామన్నారు, ఎవరి ప్రమేయం లేకుండా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు, కాంగ్రెస్, బిజెపి నాయకుల మాటలు ప్రజలు నమ్మొద్దని, మళ్లీ వాళ్ళని నమ్మితే మళ్లీ మొదటికే వస్తుందన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుంటే ఈ రాష్ట్రం ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందన్నారు, ఈనెల 30న బిఆర్ఎస్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత ఆల వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపించండి

## : జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** దేవరకద్రనియోజకవర్గము అభివృద్ధి ప్రదాత ఆల వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపించాలని జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారం చివరిరోజైన మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణలో ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. 70 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, తొమ్మిది సంవత్సరాల కేసీఆర్ పాలనలో మండలంలోని కందూరు పెద్దవాగులో కృష్ణ నీటిని పారించి వాగు పరిసర గ్రామాలలోని చెరువులను నీటితో నింపామని గుర్తు చేశారు. పూటకో పార్టీ మారే తీన్మార్ మల్లన్న ఆల వెంకటేశ్వర్ రెడ్డిని విమర్శించడం చాలా హాస్యాస్పదమన్నారు. 70 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని ఎన్ని గ్రామాలకు బిటి రోడ్లు ఏర్పాటు చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. మండలంలోని ప్రతి గ్రామానికి బిటీ రోడ్డును ఏర్పాటు చేసిన ఘనత ఆల వెంకటేశ్వర్ రెడ్డికి దక్కుతుందన్నారు. అడ్డాకుల మండలాన్ని ఎంతో అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు పొన్నకల్ మహమూద్, చంద్రమోహన్ రెడ్డి, నరేందర్ చారి, దాసరి శ్రీనివాస్ యాదవ్, ఎంపీపీ నాగార్జున రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు జాజాల రాజేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, రైతుబంధు మండల కన్వీనర్ తిరుపతిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజాగోరీ, కందూరు రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రమేష్ గౌడ్, నాయకులు దేవేందర్ రెడ్డి, విజయ కుమార్ రెడ్డి, ఎలుసరి బాలరాజు, జహంగీర్ గోరి, బొడ్డు రమేష్, పురేందర్ రెడ్డి, చాకలి శ్రీనివాసులు, కందూరు, గుడిబండ, సర్పంచులు శ్రీకాంత్, భాస్కర్ నాయుడు, ఎంపీటీసీలు రంగన్న గౌడ్, చంద్రయ్య, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# దేవరకద్రలో ముమరంగా ఆలా మంజుల ప్రచారం





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మంగళవారం నాడు దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి ఆల మంజుల. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా. మండల కేంద్రంలోని మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని రోడ్ షోలో పూర విదులగుండా తిరుగుతూ. ప్రజలకు అభివాదం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపించాలని వరు కోరారు. అదేవిధంగా. బలుసుపల్లి గ్రామంలోని గ్రామ సర్పంచ్ సరోజ శంకర్ వారి ఆధ్వర్యంలో గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వీధి వీధి తిరుగుతూ. ప్రచారాలు కొనసాగించారు. అడుగడుగునా అలా మంజులకు జన నీరాజనం బ్రహ్మరథం పడుతున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట దేవరకద్ర మండల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

### - బిజెపి పార్టీ అభ్యర్థి రతాంగ్ పాండ్ రెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి పార్టీ అభ్యర్థి రతాంగ్ పాండ్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న వివేకానంద చౌరస్తాలో బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ, నరేంద్ర మోడీ నేతృతంలో ప్రజలు బిజెపి పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నారాయణపేట లో బిజెపి పార్టీ జెండాను ఎగరవేస్తామని తెలిపారు. బిజెపి పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు గడ్డం గోపాల్, రాములు గౌడ్, చెన్నారెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, మల్లు రంగారెడ్డి ,యాది రెడ్డి , అంకిళ్ల మున్నూరు రాజు, చెన్నయ్య, గోవర్ధన్, శ్రీకాంత్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ను అభివృద్ధి చేసుకుందాం

### - ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం రోజు అల్లంపూర్ మున్సిపాలిటీలోని టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు తరపున ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్ల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో అలంపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. సీఎం కేసీఆర్ బలపరిచిన అల్లంపూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి విజయుడు గెలుపుకు ప్రతి ఒక్క ఓటరు విజయుడుకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని అష్టాదశ శక్తిపీఠమైన జోగులాంబ దేవి పుణ్యక్షేత్రంలో గత పాలకులు అభివృద్ధి విషయంలో వెనుకబడి నిర్లక్ష్యం చేశారని అన్నారు. అల్లంపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా తీసుకువెళ్దామని ప్రతి టిఆర్ఎస్ కార్యకర్త అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. అల్లంపూర్ మున్సిపాలిటీలోని 10 వార్డులలో ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్ యాదవ్‌కు ఓటు వేయాలని ప్రచారం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని 13% ‍ & %15వ వార్డు లలో మంగళవారం ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కు ఓటు వేయాలని జోరుగా ప్రచారం చేశారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం లోనే పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో జైపాల్ యాదవ్ ను గెలిపించాలని అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో యాదయ్య, జితేంద్ర, మాజీ మార్కెట్ డైరెక్టర్ తిర్పతయ్య, మార్కెట్ డైరెక్టర్ రుక్కయ్య యాదవ్, వెంకటేష్ చారి, తదితరులు ఉన్నారు.

# మంత్రిని తరిమితేనే మహబూబ్‌నగర్‌లో ప్రశాంతత

### - కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతున్నది ఎవరో మహబూబ్ నగర్ ప్రజలకు తెలుసు అని మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అందరినీ సమానంగా చూస్తూ, అన్ని వర్గాల ప్రజల ఆత్మగౌరవాన్ని రక్షించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. బిసి నినాదం ఎత్తుకొని రాజకీయాలు చేస్తున్న మంత్రి మరి ఎంతమంది బిసి నాయకుల మీద ఏపి సెక్షన్ ల మీదుగా కేసులు నమోదు చేసింది బిసి సమాజం మరిచిపోదని, ఆయన అన్నారు. నైతికంగా మంత్రి ఓటమి ఖాయం అయిపోయింది అని, ఇక టెక్నికల్ గా ఈ నెల 30 న అది పూర్తి అవుతుంది అని ఆయన చెప్పారు. ఓటమి తప్పదని తెలిసి, మహబూబ్ నగర్ ప్రజలు మంత్రిని ఓడించాలని నిర్ణయం తీసుకున్నారు అని తెలిసింది అని ఆయన అన్నారు. ఇప్పుడు మంత్రి కి మతిభ్రమించి వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు అని ఆయన చెప్పారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ, తన పక్కన ఉంచుకొంటున్నది ఎవరో మహబూబ్ నగర్ ప్రజానికానికి తెలుసు అని ఆయన చెప్పారు. పుట్టిన రోజు వేడుకలు పేరున లిక్కర్ సప్లై చేసి ఓట్లు అడగడం తనకు లేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు మహబూబ్ నగర్ లో ప్రధాన సమస్యగా మారింది మంత్రి అయన సోదరుడు అని, ముందుగా ఆ ఇద్దరినీ మహబూబ్ నగర్ నుంచి తరుముతే సగం దరిద్రం పోతుంది అని ఆయన అన్నారు. ఇతర పార్టీల లో పనిచేస్తున్న వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఇతర పార్టీల కోసం పనిచేస్తున్న వారిని గడియారం చౌరస్తా వద్ద కట్టేస్తా అని బెదిరిస్తూ కాలం గడుపుతున్నారు అని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ సంస్కృతి నా నాశనం చేసిన ఇలాంటి వాళ్ళను మనం ఆదరిస్తే మనం ఆపదలో పడ్డట్లు అని ఆయన హెచ్చరించారు. 2014 వరకు ఒక ప్రభుత్వ ఉద్యోగి అయిన మంత్రి 2023 ఎన్నికల లో 100 కోట్ల ను మద్యం కోసమే ఖర్చు చేసే స్థాయికి ఎలా ఎదిగారని ఆయన ప్రశ్నించారు. మహబూబ్ నగర్ ప్రజలు అర్థం చేసుకునే సమయం ఇది, సరియైన నిర్ణయం తీసుకొనే సమయం ఆసన్నమైంది అవినీతి పాలన కావాలా? అక్రమాలను, దౌర్జన్యాలను పారద్రోలి స్వేచ్ఛ స్వాతంత్ర్యం ఆత్మగౌరవం అందించే స్వచ్ఛమైన పాలమూరు భవిష్యత్తు కావాలా నిర్ణయం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మీరు ఈనెల 30 న వేసే ఓటు కులమతాలకు అతీతంగా, రాజకీయ సిద్ధాంతాలు ప్రక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని మహబూబ్ నగర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అసలైన పాలమూరు ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మీరందరూ నాకు అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో %ూజజ% ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారెపల్లి సురేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హనీఫ్, వి లింగమయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

### - ఎమ్మెల్యే అభ్యర్థి ఆలా వెంకటేశ్వర్ రెడ్డి







**దేవరకద్ర మేజర్ న్యూస్ :** అభివృద్ధిని చూసి ఓటు వేయాలని గ్రామస్తులు ప్రజలు ఓట్ల రూపంలో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలి అని ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.మంగళవారం నాడు మండల కేంద్రంలోని చౌదర్పల్లి హాజీలపుర్. లక్షింపల్లి తది తర గ్రామంలో.ముమ్మారంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమంలో భాగంగా వారు పర్యటించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని నియోజకవర్గం గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మళ్ళీ తెలంగాణ ప్రభుత్వమే రావాలని కావున. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎవరొచ్చి. ఏని.మాయమాటలు చెప్పినా నమ్మొద్దని 30వ తారీఖు నాడు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు అన్నారు గ్రామాలలో ఎంతో మందికి రైతులకు మహిళలకు బీదవారికి లేని వారికి రైతు బీమా రైతు బంధు ఎల్ఓసి కళ్యాణ లక్ష్మి ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందించామని వారు తెలిపరు. అభివృద్ధి చేసిన ఆలన్నకు అండగా కదులుతున్న దేవరకద్ర పల్లెలు. మొదటగా గ్రామ గ్రామాలలో మండల గ్రామాల సర్పంచ్లు నాయకులు డప్పు వైద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా చౌదర్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి 50 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో.మండల నాయకులు. కాట0 ప్రదీప్ కుమార్ గౌడ్ .కొండ శ్రీనివాసులు .చౌదర్పల్లి సర్పంచ్. యుగంధర్ రెడ్డి. ఉప సర్పంచ్ హరీష్. చౌదర్పల్లి టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు. మరియు అజిలాపురం గ్రామ సర్పంచ్. బుచ్చిరెడ్డి మాజీ సర్పంచ్ భాస్కర్. నాయకులు కార్యకర్తలు. అదేవిధంగా లక్మిపల్లి సర్పంచ్ కృష్ణారెడ్డి. నాయకులు .కార్యకర్తలు .తదితరులు.పల్గొన్నారు..

## కాంగ్రెస్‌ను గెలిపిస్తే కల్వకుర్తి రూపురేఖలు మారుస్తా

### - ప్రతి ఎకరాకు సాగునీరు - విద్యా, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి - కల్వకుర్తిలో భారీ ర్యాలీ

### - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ను గెలిపిస్తే కల్వకుర్తి రూపురేఖలే మారుస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కల్వకుర్తి పట్టణంలో ప్రధాన కూడలిలో భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా వంశీచంద్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీ సింగ్, ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం లో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు, పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేసి రైతన్నలకు సాగునీరు అందించి వారి కళ్ళల్లో ఆనందం చూస్తామన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు, బిఆర్ఎస్ దొరల పాలన నుండి ప్రజలను విముక్తి చేయాలని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు, అవినీతి పాలనకు ఓటుతోనే చరమగీతం పాడాలన్నారు, విద్యా, వైద్యం, ఉపాధితోనే ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు, ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్జున్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, మల్లెపల్లి జగన్, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, ఆశాదీప్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఎజాస్, గోరటి శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, రమణారెడ్డి, హనుమ నాయక్, సతీష్, చిన్న రాంరెడ్డి, శాన్ వాజ్ ఖాన్, పాండు గౌడ్, రామరాజు, శంకర్ నాయక్, సంతు యాదవ్, గణేష్, శేఖర్, నాని, దున్న సురేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

